# దోమాయణం

— సాయి

మనకు స్వతంత్రం వచ్చి నాలుగు పదులు నిండింది. కనుక తిరుబడిగా వెనక ముందు చూసుకోడంలో తప్పు లేదంటాను. ఈ నలభై సంవత్సరాల్లో మనమెంతో అభివృద్ధి సాధించాము. రోజూ పేపర్లో ఫుల్ సైజ్ పేజీ ఎడ్వర్ టైజ్ మెంట్ చూసినప్పుడన్నా మీరీ విషయం గుర్తిస్తారు. ఎడ్వర్ టైజ్ మెంట్‌ల మనం ఎంత ఎదిగామో తలచుకుంటే నాక ఆనందమవుతుంది.

పగలల్లా కష్టపడి పనిచేస్తాం. ఉద్యోగస్తులమైతే ఆఫీసుల్లో, ఆడవాళ్లు ఇళ్లల్లోను. రాత్రి కాగానే కమ్మని నిద్ర ముంచుకు వస్తుంది. ఉన్నవాడు డబుల్ కాట్ మీద డన్‌లప్ పరుపు మీద పవళిస్తే లేనివాడు కుక్కి మంచమో చిరుగు చాపో ఆశ్రయిస్తాడు. మీరు నిద్రకుపక్రమించగానే మొదలవుతుంది సంగీతం. హాయిగా ఎలా పడుకుంటారో చూస్తానంటూ, మీ రక్తం కళ్లజూసే దోమలున్నాయి, తస్మాత్ జాగర్త!

ఇందుగలదందులేదని సందేహంబు వలదు, ఎందెందు వెదికి జూసిన అందందే కలదని, దోమ సర్వాంతర్యామి! ఏ కాలమైనా దోమలు మన ప్రత్యక్ష దైవాలే? పురాణాల్లో కావాలని దోమల ప్రసక్తి లేకుండా చేశారు. మీకు వెతికితే దృష్టాంతాలు కనబడతాయి.

రామాయణంలో, రాముడు వాలి సుగ్రీవుల యుద్ధంలో మొదటే వాలిని చంపలేక పోవడానికి కారణం మీరు గ్రహించారా! అతడు బాణం ఎక్కుపెట్టగానే దోమ కుట్టింది. గురి తప్పితే పేరు చెడుతుందని బాణం విడవకుండా అద్దరిలో ఎవరు వాలి, ఎవరు సుగ్రీవుడో గుర్తించలేకపోయానన్నాడు. నరకాసుర వధ సమయంలో శ్రీకృష్ణుడు స్పృహ కోల్పోయిం దోమకాటు వల్లే!


దోమలకు ఎల్లలు కూడా లేవు. మీరు మంచి నిద్రలో ఉండవచ్చు, బాత్‌రూమ్‌లో ఉండొచ్చు, సర్దాగా టీవీ చూస్తూ ఉండొచ్చు లేదా పేపరు పరమానందంగా పఠిస్తుండొచ్చు, ఆఖరికి మీ ప్రియసఖితో ప్రేమాయణంలో ఉన్నా మధ్యలో మూడోజీవి దూరకూడదన్న నియమమేం లేదు దోమగారికి. అయితే ఒక్కోసారి దోమ కాటు మేలు కూడా చేస్తుంది. విషయం వివరిస్తాను. కొండకచో ప్రియురాలిని వల్లో వేసుకునే కేసుల్లో ఆమెకు జ్ఞానోదయం దోమకాటువల్లే కలగడం కద్దు. అలాంటి సందర్భాల్లో దోమగారికి ఆమె సర్వదా కృతజ్ఞురాలై ఉండాలి. మనం ఇందాక చెప్పుకున్న కథలు వాలి ప్రాణాలు కాపాడిందీ దోమే కదా. మరయితే రెండోసారి ఎందుకాపని చెయ్యలేదని మీరడగొచ్చు. దానికి సమాధానంగా సులువుగా చెప్పొచ్చు. బలగర్వితుడైన వాలి దోమకు థాంక్స్ చెప్పివుండడు. అందువల్ల రెండోసారి దోమ అతని సంగతి పట్టించుకోలేదు.

మా పడగ్గది నానుకుని చిన్న పిల్లకాలువ లాంటి మురుగు కాలువ పారుతోంది. మాకు కావల్సినన్ని దోమలని మీరొప్పుకుంటారు. ఇంట్లో చేరిన కొత్తలో దోమల సంగీతానికి బెదిరిపోయాం. టిన్‌లతో డీడీటీలు చల్లాం, చల్లిన రోజు మరింత కసిగా హరికథా కాలక్షేపం చేయించాయి.

పళ్లు పీకైనా సరే పన్నులు వసూలు చేస్తున్న ఏలిన వారికి విన్నవించుకున్నాం దోమల బాధని. వినగా వినగా ఓ రోజు కార్పొరేషన్ వారి వాన్ కిరసనాయిల్ పొగ వీధినిండా నింపిపోయింది. ఆ పొగలో ఎదురింటి రామారావు పక్కింటి శాంతను ఢీకొట్టడం, ఆపై యితని చెంప పగలడం ఎవరికీ కనబడక పోయినా వీధంతా గుప్పుమంది. రామారావుకు దొరికిన ఛాన్సు గురించి చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. పొగ మూలంగా లాభం లేకపోగా జరిగిన గల్లంతు గురించి చెప్పడమేనని తమరు గ్రహించాలి. మస్కిటో కాయిల్స్ వాడటంవల్ల ఆ పొగ సిగరెట్ పొగకన్నా ప్రమాదమైందని, చిరకాలం వాడితే రోగాలు వచ్చే ప్రమాదముందన్న విషయం మా ఆవిడ ఈ మధ్య పేపర్లో చదివి, ఇంట్లో కాయిల్స్ అన్నీ దిబ్బలో పారేసింది. మస్కిటో రిపెల్లర్స్ టీ.వి. ఎడ్వర్టైజ్ మెంట్ చూసి హుషారుగా కొన్నాం. నాలుగో రోజు అది పనిచెయ్యడం మానేసింది. కొన్న టాబ్లెట్లు మింగేవి కావు గనక దిబ్బలో పారేయక తప్పింది గాదు.

ఉదయాన్నే లేచి బ్రష్ చేసుకుంటూ మురుగు కాలవ ముందుర నిలబడ్డాను. పరీక్షగా చూసి ఎన్నిదోమలు వుండివుంటాయో ఆలోచించాను. వీటనన్నింటిని రెండు చేతులతో చంపేటందుకు ఎంతమంది మనుషులు కావాలో ఎన్నిరోజులు పడుతుందో లెక్కలు వేశాను. మురుగు కాలువ ముందు నిలబడి అటే పిచ్చి చూపులు చూస్తున్న నన్ను చూసి మా ఆవిడ హడలిపోయింది. అందులో దూకే ప్రయత్నం చేస్తున్నానుకొందేమో అర్జంటుగా బయటకొచ్చి నన్ను లాక్కెళ్లింది, నే చెప్పేది వినకుండా

మధ్యాహ్నం లంచ్‌లో గుర్నాథంను అడిగాను "ఒక మనిషి ఒకదోమను పదినిముషాల్లో చంపితే, మూడవేల దోమల్ని ఎంతమంది



మనుమలు నాలుగు రోజుల్లో చంపగ రని"
వాడు లెక్కల్లో ఫస్టు.

నా ప్రశ్న విని నావైపు జాలిగా కాడు. "గురూ, దోమకాటుకి నీమతి చెడినట్లు ం. ఈ వేళ సెలవ్ పెట్టి రెస్ట్ తీసుకో" అన్నా ు.

ఆ వేళ ఆఫీసులో డ్రాఫ్టింగ్‌లో మిస్కి టోస్ అన్నమాట ఆరుసార్లు వ్రాసి మా స్‌తో చివాట్లు తిన్నాను.

దోమలపై నా రీసెర్చిలో, మురు వల్లే దోమలు విజృంభిస్తున్నాయంతో బతికేస్తున్న యని తెలిసింది. వెంటనే ఇంట్లో అత్యవసర సమా వేశం ఏర్పాటు చేసి, మురుగు నిలవ ఉండా చూడటం, తద్వారా దోమల నివారణ అన్న సిద్ధాంతం చదివి నా విజ్ఞానాన్ని అ వరికీ పంచిపెట్టాను. మా పెద్దాడు వాడి సైన్సు టెక్స్ట్‌లో ఈ విషయం ఉంది పొమ్మ కొట్టి శాడు. ఇంటి చుట్టూతా నీరు నిల ఉండా మురుగు కాలువ ఉండగా ఇంట్లో ఏం చేసినా ప్రయోజనం లేదని వాళ్ల వాదన.

ఇలా కాదని ఉదయాన్నే నడుంక పార తీసుకున్నాను. మా రోడ్లో దిబ్బ మీద న్ను తవ్వాను. పెద్దాణ్ణి సాయం రమ్మంటే వల్ల కాదన్నాడు. ప్రభుత్వం అవిశ్వాస తీర ంలో ప్రతిపక్ష నాయకుడి ప్రసంగం లా మా ఆవిడ నా మొహాన్నే దండగమారి పనని, వెధవ పనని దులిపేస్తూ ఓ లెక్చరిచ్చింది. అయినా నుగు వెంటనే ఏకమార్కుడిలా నేనే పారతోవ వ్న తీసి పేరు పెలిచే చోటల్లా మన్ను వి ను. బయట మురుగు ాలవ పూడిస్తే అసలు గొడవుండదు. మేస్త్రీ ర ులు ఇంటికి వెళ్లి బండెడు మన్ను కావాలని వచ్చి సాయంత్రం కల్లా కావాలన్నాను.

ఇంటికొచ్చేసరికే మా పెద్దాడు నేను ాడ్చే సిన వంటింటి మురుగు కాలవ మళ్లీ తవ్వుతున్నాడు. వాడిపై కోప్పడ్డాను. "ి ంట్రా ఈ పని, నాకు సాయం చెయ్యకపోగా'

"పో డాడీ! మీ మూలంగా మమ్మీ ారిప డింది".

"అయ్యో" పడింది సాక్షాత్తు అర్ధాంగి దాని కంగారు పడ్డాను. "మరేం కాలేదులెండి" యాత్రి ముప్ఫై వంకలు తిప్పింది. మా ఆవి అస లింతకీ ఆమె వంటింటి తూము దగ్గరే గంజి వార్చే అలవాటుంది. ఆ రోజూ గంజి ార్చి నప్పుడు కాలవ పూడ్చివేయడంతో, గంజి బయటకు పోక వెనక్కి వచ్చింది. ఆవిడ ాన్ని


> ### శ్రీశ్రీ హాశ్చర్యం!
>
> ప్రముఖ కవి శ్రీశ్రీ విపరీతంగా సిగరెట్లు కాల్చడం చూసి ఓ అభిమాని ఆయనతో "సిగరెట్ మరీ అలా కాల్చ టం అంత మంచిది కాదండీ" అన్నాడు. "మరిలా కాలిస్తే మంచిదండీ?" అమా యికంగా అడిగాడు శ్రీశ్రీ.
>
> పద్మశ్రీ (మాణిక్యారం)

చూడక హడావుడిలో తొక్కి కాలు జారి పడింది. అదృష్టవశాత్తూ అక్కడ రోళ్ళు, రాళ్లు లేకపోబట్టి గాని, నేను చేసినపనికి ఆవిడ తల పగిలిపోయేదని, నాపై దుమ్మెత్తిపోసింది. తన తల పగలడం నా అభిమతం కాదని, దోమ ల మాడు పగలగొట్టడమే నా ధ్యేయమని ఆమెకు నచ్చ చెప్పడానికి తాతలు దిగివ చ్చారు.

సాయంత్రం బండిలో మన్ను తీసుకుని రాములు వస్తూనే ఎక్కడ పొయ్యాలని గావుకే కలు వేశారు. మా ఆవిడ బయటకొచ్చి ఎవరు తెమ్మన్నారు పొమ్మంది. దొడ్లోంచి నేను అర్ధం టుగా పరుగెత్తుకుంటూ వచ్చి వాణ్ణి ఆపకపోతే వాడు పోయేవాడే. ఇప్పుడు మన్నెందుకు అని నిలదీసి అడుగుతున్న శ్రీమతినిలెక్కచేయకుం డా వాణ్ణి బండెడు మన్నూ వీధిలో గుమ్మం పక్కనే పోయమని చెప్పి తాపీగా సిగరెట్ వెలిగించాను.

బాగా చీకటి పడ్డాక భోజనం ముగించి పార పట్టుకుని బయటకొచ్చాను. కర్ఫ్యూరోజు లు కావు గనుక నా అదృష్టం బాగుంది. ఏదైనా పని పెందలాడే చెయ్యడం వొంటికి మంచిది. నా ఇంటి ముందు పారపుచ్చుకుని నిల్చున్నా నక్సలైట్‌నని జొక్కలో తోసెయ్యగలరు. పార తో మన్ను తవ్వేసి కాలవలో పోసేశాను. ఇప్పుడు మాఇంటి ముందు కాలవ పూడిపో యింది. మురుగు నిరంతరా పక్కింటి వైపు ప్రవహిస్తోంది. పని అవగానే సైలెంట్‌గా లోప లికి వచ్చేసి మంచమెక్కాను.

తెల్లవారుతూనే కొత్తరకం సుప్రభాతం విన పడింది. ఇదేదో కొత్తదేముంది ఉంటుందిలే అని కళ్లు మూసుకుని అలాగే పడుకున్నాను. మొహం కడుగుదామని ఇక లేచి ఇవతలికి రాగానే మా ఆవిడ చిరాకుగా చూస్తూ పేస్ట్ అందించింది. ఇదేంటబ్బా పొద్దున్నే ఏమైంది విడకు అని ఆలోచిస్తూ మొహం కడిగానో లేదో, పక్కింటి వెంకటాక్షమ్మగారు వచ్చి "ఏమయ్యా, నీకేమైనా బుద్ధి ఉందా? నీఇంటి ముందు మురుగు ఉండకూడదని మావైపు తోసేస్తావా? మా గుమ్మం ముందునుంచి మురుగు పారు తుంటే నేమారుకుంటాననుకున్నావా? మధ్యాహ్నం కల్లా ఇదంతా బాగు చేయించక పోయావో న్యూసెన్స్ కేస్ పెడతాను" అంటూ రంకెలేసి పోయారు. నా మొహం కందగడ్డలా మారింది. చేసుకున్న వారికి చేసుకున్నంత



అంటూ శ్రీమతిలోనికెళ్లింది.

ఆ ప్రయత్నం అలా బెడిసి కొట్టగ మర్నాడు సాయంత్రం ఓ ఫెస్టిసైడ్స్ డీల దగ్గరికి వెళ్లాను. సాదరంగా లోపలికి ఆహ నించి, "ఏం సార్ ఏ పైరుకు, ఏ తె ఏమందు కావాలి" అంటూ అడిగాడు.

"అయ్యా, తెగలు, ఛీడలు మా ఇంటి పట్టాయి. దోమలు చావడాన్కి మంచి మందుం చూడం"దన్నాను. అతగాడు నవ్వేసి డిడి చల్లమన్నాడు. అది పన్జేయలేదని చెప్పాం ఇక మందేమీ లేదన్నాడు. నాకు చాలా కో వచ్చింది. రోజా టీవీలో రకరకాల పురుగుల చూపించి భయపెట్టి వాటిని చంపే మందుల మనమీద చల్లుతుంటే అస్ట్రాల్ దోమల చంపే మందు లేదంటాడేం? "రకరక మందులు చల్లి, జనానికి నిత్యరోగం గా డాక్టర్లకు నిత్యభోగం గాను దేశం అభివ చెందేటట్లు అనేక ఫెస్టిసైడ్స్ కనిపెడుతు కంపెనీలు దోమలు చావడానికి మందే తయా చెయ్యలేదా"ని అడిగాను.

అతగాడికి కోపం వచ్చింది. "ఏంటా మీ ఉద్దేశ్యం ఏమిటి? రైతులు వంటలు ప పోతున్నా మందులు చల్లకూడదంటా మందులు చల్లి నందువల్లే రోగాలు వస్తు యంటారా?" నేనేం తక్కువ తిన్లేదు. పేపర్ల రేడియోలో పురుగుల మందులు చల్లినం వల్ల వచ్చిన దుష్పలితాలు అప్పుడప్పు చెప్పేసినవన్నీ ఉటంకించి నాథియరీని గట్ సపోర్టు చేసుకున్నాను. ఆ డీలర్‌కి ఒళ్లు మ

## తాళం వేస్తుంది

ఉత్తరాది పోస్టుబాక్సులో వేసిరమ్మ ని తన మనుమడిని పంపాడు రంగ నాథం. కొంతసేపటికి వాడు ఉత్తరం పోస్టు చేయకుండా తిరిగి తెచ్చేశాడు.

"ఏమిరా ఉత్తరం పోస్టు డబ్బాలో వేసి రమ్మంటే తెచ్చేశావేమిటి?"

"మరేం ఆ పోస్టుడబ్బాకు తాళ వేసింది"

కె.వి.మధుసూదనరావు.

చివరికి తన దగ్గరేం మందులేదు పొ న్నాడు.

ఇది మందులతో పోయే రోగం కాదని తేలి పోయింది. పొలిటికల్‌గా పెద్ద రివల్యూషన్ లేవదీస్తే! ఈ వంకతోనైనా పొలిటికల్ ఫిగర్ అవవొచ్చేమో! అసెంబ్లీలో ఎప్పుడూ "దోమల్ని చంపలేని ప్రభుత్వం"పై అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు లేదు. అంసెబ్లీలో, పార్లమెంట్‌లో దోమల గురించి చర్చించరా? శ్రీ దోమగారు శ్రీ ఎమ్.ఎల్.ఎ. గార్ని, శ్రీ ఎమ్.పి. గార్ని కుట్టవా? సామాన్యుడికి అవసరమైన సౌఖ్య మై న నిద్ర' గురించి ఎవరికి పట్టదేం అని నా మనసు ఆక్రోశించింది. సైంటిస్టనై ఉంటే జీవి తాంతం దోమలను చంపే మందు కనుగొనడంలో ప్రయోగాలు చేస్తూ గడిపేసే వాణ్ని కదాని ఆవేశపడ్డాను. ఓట్లేసి గెలిపించిన నాయకులు మళ్లీ ఎలక్షన్లలో దోమల సంగీతంలా ఓట్లడ గకపోతారా, అప్పుడు చెబుతాను వాళ్ల పని అని ఓదార్చుకున్నాను. నాయకులకు పట్టకపోతే పోయే! ఈ జనం ఎన్నాళ్లు సహిస్తారు? ఇన్ని స్ట్రైకులు, బంద్‌లు చేస్తున్నారు. ఎప్పుడైనా ఒక్కటంటే ఒక్క స్ట్రైకుగాని, బంద్‌గాని దోమ లకోసం చేశారా? దోమలు నశించాలన్న స్లోగన్ మీరెప్పుడన్నా విన్నారా?

మహా ఉద్గ్రంథాలు, కవిత్వాలు వ్రాసిన కవులు సైతం దోమల్ని నిర్లక్ష్యం చేశారే? మన నిత్య జీవితంలో ఓ భాగమైన దోమ గొప్పదనాన్ని ఎవరు గుర్తించనందుకు నేను చింతిస్తున్నాను. కనీసం "దోమలేరా జీవితం, దోమలేరాశాశ్వతం" అంటూ పారే మురుగు కాలవలని సైతం ఎవరూ గుర్తించకపోవడం అమానుషం.

"తెలుగు దోమల పీడిత జనమంచ్" అన్న పేరుతో ఓ సంఘం పెడితే ఎలా ఉంటుందని ఓ స్నేహితుడితో చర్చించబోయాను. "నీకేదో అయ్యిందివాళ" అంటూ లేచెళ్లిపోయాడతను. పోనీంది. కనీసం మీరైనా విషయాన్ని అర్థం చేసుకోగలరని ఆశిస్తాను. దోమకాటు పీడిత జనానికి ఓ సంఘం అవసరం. వాళ్లకి హాస్పె టల్స్‌లో వెంటనే ఉచితప్రవేశం, లభించాలి. వాళ్లకి ఫ్రీబస్ పాస్‌లు ఇవ్వాలి. వాళ్లకి గుర్తిం పుకార్డులుండాలి. ఆ గుర్తింపు కార్డులు ఉన్న జనాన్ని కుట్టమని దోమలు హామీ ఇవ్వాలి. ఆ హామీ ఇచ్చేదాకా మనమంతా ఆమరణ నిరా హార దీక్షలు చెయ్యాలి. పోరుడైన మన హక్కుల్ని సాధించుకోవాలి. కనుక విజ్ఞులైన మీ అంద రూ నేను స్థాపించబోయే "తెలుగు దోమ పీడిత జనమంచ్"లో తప్పక చేరతారని ఆశిస్తున్నాను. ఏదీ మీరందరూ నాతోపాటు మన సంఘానికి జై కొట్టరేది! "జై తెలుగు దోమ పీడిత జన మంచ్!"

*

